## కాంగ్రెస్‌తోనే రైతుల ఆత్మహత్యలు



దామెర : కాంగ్రెస్ హయాంలో కరెంటు సక్కగ రాక, పంటలు పండక చాలా మంది ఆత్మహత్య చేసుకున్నరు. ఇప్పుడు ఆ పార్టీ వాళ్లు వ్యవసాయానికి మూడు గంటలే కరెంటు ఇస్తామనడం తెలివితక్కువతనం. కాంగ్రెస్ నిర్వాకంతోనే గతంలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. అప్పుడు నానా ఇబ్బందులు పడ్డాం. కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే మళ్లీ రైతుల ఆత్మహత్యలు జరిగే అవకాశం ఉంది. కాంగ్రెస్ అంటున్న మూడుగంటల కరెంటును రైతులమంతా వ్యతిరేకిస్తాం. పదేళ్లుగా సీఎం కేసీఆర్ 24గంటల కరెంటు ఇస్తున్నరు. భూగర్భజలాలు పెరిగి బావుల్లో ఎండాకాలం కూడా పుష్కలంగా నీరు ఉంది. అంతాబాగానే ఉంది. కాంగ్రెస్ విధానాలు బాగాలేవు.

**- గొంది చంద్రారెడ్డి, రైతు ఓగ్లాపూర్**

## ధరణి లేకుంటే ఆగమవుడే..



భీమదేవరపల్లి : ధరణి లేకుంటే మళ్లా ఆగమవుడే.. పట్వారీ వ్యవస్థ అంటే దళారుల రాజ్యం.. మళ్లా మాకు ఆ రోజులు అవసరమా..? మా భూమి మాకు ధరణి బుక్కుల ఎక్కింది. గుంట భూమితో సహా లెక్కలున్నయ్.. గతంలో రెవెన్యూ ఆఫీసు చుట్టూ చెప్పులరిగేలా తిరిగేది. 1బీ అంటరు, పహాణీ అంటరు, శేత్వార్, నకల్లు ఇట్ల చెప్పుకుంటా పోతే చాలున్నయ్..ఆఫీసుకు పోతే ఆ బుక్కుల ఓ తీరు ఈ బుక్కుల ఓ తీరు ఉన్నదంటరు. ఒక్కోసారి ఆఫీసోళ్లు అప్పటి బుక్కులే దొరుకత లేవంటరు. ధరణి వచ్చినంక పంచాయితీలు తగ్గినయ్. ఏడాదికి రెండు సార్లు రైతు బంధు రావట్టే.. రైతు బీమా ఉంది. ఇంతకంటే ఇంకేం కావాలె.. రైతు ప్రభుత్వమంటే బీఆర్ఎస్‌దే.

**-చేరాల తిరుపతి, భీమదేవరపల్లి**

# పరకాల నియోజకవర్గం

## పాలిటెక్నిక్‌లో జిల్లా స్థాయి క్రీడాపోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాళ్లు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 24 : వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం జిల్లా స్థాయి పాలిటెక్నిక్ క్రీడోత్సవాలు ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొని ప్రతిభ చాటారు. ముఖ్యఅతిథులుగా బాలికలు, బాలుర కాలేజీల ప్రిన్సిపాళ్లు డీ శోభారాణి, బైరి ప్రభాకర్ హాజరై పోటీలు ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, షటిల్ బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో కన్వీనర్ నటరాజశేఖర్, అధ్యాపకులు విజయ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంధ క్రీడాకారులకు కిట్ల పంపిణీ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 24: జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననున్న అంధ క్రీడాకారులకు వరంగల్ జిల్లా బ్లైండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. వరంగల్ జిల్లా బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరబోయిన కైలాస్‌యాదవ్ కార్యదర్శి కుమారస్వామి, మేనేజర్ కోశాధికారి జె.యుగేందర్ గౌడ్ పాల్గొన్నారు. కాగా, లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల కరస్పాండ్ కల్యాణిని అభినందించారు.

## నిట్‌లో అంతర్జాతీయ సదస్సు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 24 : వరంగల్ నిట్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్, కెమికల్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్(ఐఎన్‌సీఈఈఈ-23)లో న్యూ ఫ్రాంటియర్స్‌పై 3వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను శుక్రవారం నిర్వహించారు. ఐఐటీ బాంబే మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ దేవాంగ్ ఖాఖర్ సదస్సు ప్రారంభించగా డాక్టర్ కే పట్టాభిరెడ్డి, నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి పాల్గొని మాట్లాడారు. దేశంతోపాటు న్యూజిలాండ్, సింగపూర్, యూఏఈ నుంచి 160 మంది తమ పరిశోధనలను సదస్సులో సమర్పించారు.


## ఫారం సి-1

(అభ్యర్థి వార్తపత్రికలు, టీవీలో ప్రచురించుట కొరకు)

### క్రిమినల్ కేసుల గురించి ప్రకటన

గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఇన్ WP(సివిల్) నం.536 ఆఫ్ 2011 యొక్క తేది 25 సెప్టెంబర్, 2023 తీర్పు ప్రకారం (పబ్లిక్ ఇంటరెస్ట్ ఫౌండేషన్ & Drs. Vs యూనియన్ ఆఫ్ ఇండియా & ANR)

అభ్యర్థి పేరు : **చల్లా ధర్మారెడ్డి**
చిరునామా : ఇ.నెం.2-5-357, నక్కలగుట్ట, హన్మకొండ, వరంగల్ అర్బన్.
రాజకీయ పార్టీ పేరు : **భారత రాష్ట్ర సమితి (B.R.S.)**
ఎన్నిక పేరు : శాసనసభ-2023
నియోజకవర్గం పేరు : **104-పరకాల**

**104-పరకాల చల్లా ధర్మారెడ్డి** అను నేను పైన తెలిపిన ఎలక్షన్ కొరకు అభ్యర్థిని, నా యొక్క క్రిమినల్ పూర్వ ప్రవర్తన గురించి ప్రజా సమాచారం కొరకు ప్రకటన చేస్తున్నాను.

| క్ర.సం. | అపరిష్కృత క్రిమినల్ కేసులు | క్రిమినల్ నేరాల దోషిత్వకేసుల గురించి వివరాలు | | |
|---|---|---|---|---|
| న్యాయస్థానం పేరు | కేసు నెం. & కేసు స్థితి | సంబంధిత చట్టాల సెక్షన్ల మరియు నేరాల సంక్షిప్త వివరణ | న్యాయస్థానం పేరు & ఉత్తర్వు తేది | నేర వివరణ & విధించిన శిక్ష |
| 1. గౌరవనీయ JFCM ములుగు, జయశంకర్ భూపాలపల్లి | POR 4731/95, 4732/95 FRO ములుగు, Final Report దాఖలు కాలేదు. విచారణలో ఉన్నది. | Under Section-20, 44 AP Forest Act, Section-2 of Forest Conservation Act. అనుమతి లేకుండా మొరము మరియు రాయి తరలిస్తున్నారని అభియోగం | వర్తించదు | వర్తించదు |

నియోజకవర్గ పేరు స్థానంలో రాష్ట్రాల మండలి ఎన్నికలు లేదా ఎమ్మెల్యే శాసనసభ ఎన్నికలో ఏదేని సంబంధిత ఎన్నికలను ఉదహరించండి.


# పరకాలలో ఎగిరేది గులాబీ జెండానే

- **ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**
- **బీఆర్ఎస్‌లో పలువురి నాయకుల చేరిక**



పరకాల : పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల/ దామెర/ గీసుగొండ/ నడికూడ, నవంబర్ 24 : ఎన్నికల్లో పరకాల గడ్డపై ఎగిరేది గులాబీ జెండానేనని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని పోచారం గ్రామానికి చెందిన బీజేవైఎం నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాయన్నారు. పార్టీలో చేరిన వారిలో కే సురేశ్, మోహన్, నిఖిల్, వెంకి, అంజి, నిహాల్, అరవింద్, నితిన్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోరె రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, దామెర మండలం పసరగొండ, పులుకూర్తి, దామెర గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. పార్టీలో చేరినవారిలో శ్రీనివాస్, అభిలాష్, నాగరాజు, గణేశ్, దినేశ్, రాజ్‌కుమార్, వంశీ, కిట్టు, అఖిల్, శివతేజ, హేమంత్, ప్రవీణ్, సాయితేజ్, వరుణ్, సన్నీ, మున్న, ప్రేమ్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు అమ్మ సాంబయ్య పాల్గొన్నారు. కాగా, గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామానికి చెందిన యూత్ నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారిలో ముస్కు రమేశ్, నాలుగో వార్డు సభ్యుడు గోనె జైపాల్, కాంగ్రెస్ నాయకులు గాడుదుల రాజు, రాజు, సతీశ్, అయిలయ్య, పెద్దమల్లేశంతో పాటు మరో 30 మంది ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనె మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, చల్లా రాజుకుమార్ పాల్గొన్నారు. నడికూడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు సమ్మయ్య, మాచర్ల సదానందం, శనిగరపు అయిలయ్య, దొరి ఎల్లస్వామి గౌడ్, మురహరి రాజు, ఈర్ల బిక్షపతి, ఈర్ల ప్రతాప్, ఈర్ల శ్రీనివాస్, ఒంటేరు రవీందర్, దైనంపల్లి బాబు, రమేశ్, శ్రీనివాస్, ఈర్ల సునీల్, ప్రశాంత్, సంతోష్, భోగి రాజు, బత్తిని చంద్రమౌళి బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే ఆహ్వానించారు.

## పరకాలలో చల్లా గెలుపునకు కృషి చేస్తాం



మద్దతు తెలుపుతున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

పరకాల, నవంబర్ 24 : ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, జిల్లా అధ్యక్షుడు బండి సారంగపాణి అన్నారు. రాజిపేటలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్ కులస్తులంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారన్నారు. పరకాలలో చల్లా ధర్మారెడ్డికి ప్రతి ముదిరాజ్ అండగా నిలిచి గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ కళాకారుల విభాగం కన్వీనర్ వెంకన్న, పరకాల ఏఎంసీ చైర్మన్ నిప్పాని సత్యనారాయణ, నాయకులు బండి శ్రీధర్, భిక్షపతి, గుండెబోయిన అశోక్, బండి సతీశ్, రవీందర్, భాషబోయిన సాగర్, దామ అనిల్, గొర్రె రాజు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించాలి

### గ్రామాల్లో పార్టీ శ్రేణుల ప్రచారం



పరకాల : వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి




సంగెం : తిమ్మాపురం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పరకాల/సంగెం/ఆత్మకూరు/దామెర/గీసుగొండ, నవంబర్ 24 : అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని సీతారాంపురం గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి ఆధ్వర్యంలో, ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల, పెంచికలపేట, కామారం, గూడెప్పాడ్, తిరుమలగిరి, ఆత్మకూరు గ్రామాల్లో రేవూరి సుధాకర్‌రెడ్డి, కాంతాల కేశవరెడ్డి, బీరం శ్రీలతా రామకృష్ణారెడ్డి తదితరులు ప్రచారం చేశారు. దామెర మండలంలోని ఊరుగొండలో బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు జన్ను సాంబయ్య ఆధ్వర్యంలో, ముస్త్యాలపల్లిలో సిలివేరు రాజు ఆధ్వర్యంలో, 16వ డివిజన్ జాన్‌పాకలో డివిజన్ నాయకులు సుంకరి శివకుమార్, గోదాసి చిన్న ఆధ్వర్యంలో, గోపాల్‌రెడ్డినగర్ కాలనీలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.



ఆత్మకూరు : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దామెర : ఊరుగొండలో ప్రచారం చేస్తున్న జన్ను సాంబయ్య, నాయకులు



గీసుగొండ : జాన్‌పాకలో ప్రచారం చేస్తున్న సుంకరి శివకుమార్, గోదాసి చిన్న